THE ANDHRA PATRIKA - MADRAS.

ఆంధ్రపత్రిక

4 పేజీలు వెల 1 అణా.

Regd. No. M. 1118 సంపుటం 40. సంచిక 168 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారము 18-9-1953

ఆంధ్రప్రభుత్వంలో పనిచేయడానికి వచ్చే ఆంధ్రేతరోద్యోగులకు సంజీవరెడ్డిగారిహామీ

—2 వ పేజీ

ఆంధ్ర రాష్ట్రావతరణ మహోత్సవ సమయంలో
తోరణములకు మొదలుగాగల అలంకరణముల నుపయోగించు
కాగితపు కెంపాలను, జెండీలను (త్రివర్ణములలో)
సి సీ లితో వర్క్స్,
గాంధీనగరం, విజయవాడ-2. ఫోన్: నెం. 400
మరియు నెం. 3, లాల్‌బాగ్ రోడ్డు, బెంగుళూరు-2. ఫోన్: నెం. 8000

ప్రకాశంగారు ప్రజాసోషలిస్టుపార్టీతో సంబంధం తెంచుకోడానికి కార్యవర్గ అభ్యంతరం

వివిధపక్షాలనుకూడదీసిఆంధ్రలో మిశ్రమ మంత్రివర్గాన్ని స్థాపించదలుచుకుంటే కొత్తనాయకునిఎన్నికజరగాలనితీర్మానం

పంతులుగారుఅనుసరించదగినమూడుమార్గాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: ఆంధ్రలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వ నాయకత్వం వహించడానికి వీలుగా ప్రకాశం పంతులుగారిని పార్టీ బాధ్యతలనుంచి విడుదల చేయ నిరాకరిస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ దేశీయ కార్యవర్గం నేడు తీర్మానించింది.

అయితే, నూతనరాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రాతిపదికపై స్థిమితమైన ప్రభుత్వం ఏర్పడేందుకు వీలుగా ఇతర పార్టీలతో సంకీర్ణ ప్రభుత్వంలో చేరడానికి ప్రజాసోషలిస్టు పార్టీ సంసిద్ధంగా వున్నదనీ, అటువంటిదానికి కాంగ్రెస్ పార్టీ కనక అనుకూల్యం చూపితే ఆ విధంగాచేరే పార్టీల సభ్యులంతా కలిసి తమ నాయకుని ఎన్నుకోవాలనీకూడా తీర్మానంలో తెలియచేశారు

తీర్మానం పూర్తిపాఠం ఈ విధంగా వుంది ప్రకాశం పంతులుగారు కాంగ్రెస్ అధ్యక్షునితో తమ సంప్రతింపుల గురించి సమర్పించిన నివేదికను కార్యవర్గం విన్నది. ఆంధ్రలో స్థిమితమైన ప్రభుత్వానికి నాయకత్వం వహించేందుకుగాను ప్రకాశం పంతులు గారు ప్రజాసోషలిస్టుపార్టీతో సంబంధం వదులు కోవాలనే షరతును కార్యవర్గం నిశ్చయమైన అభ్యంతరం చెప్పుతున్నది కార్యవర్గం దృష్టిలో ఏ పక్షమైనా పార్టీ బాధ్యతల నుంచి విడుదల చేయడము సమంజసమే వుండదు. అటువంటి దానిని నాయకత్వం వహించదు ఆంధ్రలో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన తుది నిర్ణయాన్ని ప్రకాశంపంతులుగారికి వదిలిపెట్టడమైంది ఇప్పుడు ఆ నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తున్నది.

నూతన రాష్ట్రం ప్రజాస్వామ్య ప్రాతిపదికపై స్థిమిత పడడంకన్న ప్రత్యేక పరిస్థితులను పురస్కరించుకొని స్థిమితమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఇతర పార్టీలతో సహకరించడానికి కార్యవర్గం విముఖంగా లేదు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి నిర్ణయం జరిగేపక్షంలో ఆ సంకీర్ణప్రభుత్వ నాయకుని, అది ఏర్పడడానికి సహకరించే అన్నిపార్టీలూ ఎంచుకోవలసి వుంటుంది.

మూడే మార్గాలు

సహకారాంతరం ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు ఆచార్య జె. బి. కృపలానీ తీర్మానాన్ని వివరిస్తూ ఇల్లా అన్నారు: "ప్రకాశం పంతులుగారి నిదర్శనాను వదిలివేదామనిబట్టి ఆయన అనుసరించదగిన మార్గాలు మూడే వున్నాయి (1) పరిస్థితిని పరిశీలించి మీదట కాంగ్రెస్‌తో కొనసాగుతూ చేరడానికి తటపటాయించడం రాలేదని చెప్పడ్డు (2) అంగీకృత కార్యక్రమం

(2 వ పేజీ చూడుడు)

కేరళ రాష్ట్రప్రభుత్వ భవిష్యత్తు

ప్రజాసోషలిస్టుల వైఖరిపై తర్జన భర్జనలు

తిరువనంతపురం, సెప్టెంబరు 16: తిరాంకూర్-కొచ్చిన్ శాసనసభలో కాంగ్రెసుకు మెజారిటీ లేకుండా పోవడంతో, రేపు 22-వ శాసనసభ సమావేశమైనప్పుడు ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులు 10 మంది ఏ మార్గం తొక్కుతారా అన్నది ఇప్పుడు తీర్చవలసిన తీర్మానాలలో వున్నది రాష్ట్రీయ ప్రజాసంఘాల కార్యవర్గం తమ భవిష్యత్సిద్ధాంతాన్ని నిర్ణయించుకోవడానికి శుక్రవారంనాడు సమావేశమైవుంటోంది

ప్రజాసోషలిస్టుల సమస్యకు సంబంధించి కాంగ్రెసు వారితో మరికూ తూగడలేదు. కొచిన్ జనాభాపరిషత్ సమితివారు సమస్యా కార్యక్రమం గురించి సమర్పించిన నివేదికను కార్యవర్గం విన్నది. ఆంధ్రలో స్థిమితమైన ప్రభుత్వానికి నాయకత్వం వహించేందుకుగాను ప్రకాశం పంతులు గారు ప్రజాసోషలిస్టుపార్టీతో సంబంధం వదులు కోవాలనే షరతుపై కార్యవర్గం నిశ్చయమైన అభ్యంతరం చెప్పుతున్నదు కార్యవర్గం దృష్టిలో ఏ పక్షమైనా పార్టీ బాధ్యతల నుంచి విడుదల చేయడము సమంజసమే వుండదు. అటువంటి దానిని నాయకత్వం వహించదు ఆంధ్రలో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన తుది నిర్ణయాన్ని ప్రకాశంపంతులుగారికి వదిలిపెట్టడమైంది ఇప్పుడు ఆ నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తున్నదు.

నూతన రాష్ట్రం ప్రజాస్వామ్య ప్రాతిపదికపై స్థిమిత పడడంకన్న ప్రత్యేక పరిస్థితులను పురస్కరించుకొని స్థిమితమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఇతర పార్టీలతో సహకరించడానికి కార్యవర్గం విముఖంగా లేదు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి నిర్ణయం జరిగేపక్షంలో ఆ సంకీర్ణప్రభుత్వ నాయకుని, అది ఏర్పడడానికి సహకరించే అన్నిపార్టీలూ ఎంచుకోవలసి వుంటుంది.

ఇరాక్‌లో మంత్రివర్గ ప్రతిష్టంభన పరిష్కారం

పార్లమెంట్ ప్రజాసభాధ్యక్షుడు మహమ్మద్ ఫాదిక్ జమాలీ నాయకత్వాన ప్రభుత్వం

బాగ్దాద్, సెప్టెంబరు 16: ఇరాక్ రాజు ఫైజల్ నేడు డాక్టరు మహమ్మద్ ఫాదిల్ జమాలీని దేశంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా అర్థించారు. తాయన ఇరాక్ పార్లమెంటు ప్రజాప్రతినిధి సభ అధ్యక్షుడుగా వుంటున్నారు

ఇంతవరకు ఇరాక్ ప్రధానిగా పనిచేస్తున్న జనరల్ నూరీ ఎస్ సయీద్ ఫాయ్ ఇచ్చిన రాజీనామాను నేడు రాజుగారు అంగీకరించినట్లు తెలుస్తున్నది. తాయీద్ ఫాయి దేశంలో మైనారిటీ ప్రభుత్వాన్ని నడుపుతూ సెప్టెంబరు 1 వ తేదీనాడు పార్లమెంటులో మెజారిటీ పక్షంవారి నాయకుడు జనరల్ నూరీఎల్ సయ్యద్ ప్రభుత్వాన్ని నిర్మించేందుకు నీలుగా తన రాజీనామాను యిచ్చారు జనరల్ నూరీ అనారోగ్య కారణాలవల్ల ప్రభుత్వ నిర్మాణంను విరమించుకున్నారు అందువల్ల రాజు జమాలీని ఆర్థించారు

జమాలీ అయిదారుగురు ఇరాక్ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. ఈ రాత్రిలోగా ఆయన తన ప్రభుత్వంలో ఎవరెవరిని మంత్రులుగా తీసుకోదలచినదీ, ఆ పేరు కొని ప్రకటన చేస్తారు. యీ ప్రభుత్వంలో స్వతంత్రులు, యువకులు మంత్రులుగా వుండగలట్లు తెలుస్తున్నది

కొయిరో రక్షణదర్శనలు

తాజ్పు అధ్యక్షుడు జనరల్ నజీబ్ నిన్న దేశద్రోహులను గురించి మాట్లాడిన అనంతరంనుంచి కొయిరో మిలటరీ గవర్నరు రక్షణ సంబంధమైన చర్యలు మరీ కట్టుదిట్టం చేశారు ఇక ఈ దేశద్రోహులను శిక్షించడానికని ఏర్పాటయిన విప్లవ న్యాయస్థానం వారికి శిక్షలను మరింత శిక్షించడానికని అధికారాలనూ పుచ్చుకున్నట్లు అత్యవసరక్రాస్తున్నది.

"కాంగ్రెసుసభ్యుడే ఆంధ్రముఖ్యమంత్రి"

ఆంధ్రప్రదేశ కాంగ్రెసు కార్యవర్గ ఏకగ్రీవ తీర్మానం: ఇప్పటివరకు సంజీవరెడ్డిగారు జరిపిన చర్యలకు ఆమోదం

మదరాసు, సెప్టెంబరు 17, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్నరాత్రి ఇక్కడ లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ కార్యాలయంలో సమావేశమై "కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యుడు ముఖ్యమంత్రిగ వుండాలని" ఏకగ్రీవముగ తీర్మానించారు. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షతవహించారు.

"ఇంతవరకు ఆంధ్ర రాష్ట్రంలో స్థిరమైనప్రభుత్వ స్థాపన సందర్భమున ఆంధ్ర శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకుడుగ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తీసుకొనినదర్యలను" కార్యవర్గం ఆమోదించింది

"కాంగ్రెసు అధిష్ఠాన వర్గము వారు ఆమోదమునకు లోబడి ఆంధ్రలో సుస్థిర ప్రభుత్వస్థాపనకు అవసరమగు చర్యలను తీసుకొనుటకు కార్యవర్గము శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి అధికారము కూడా యిచ్చింది"

"ప్రకాశంగారిని ప్రజాసోషలిస్టు పార్టీనుండి విడుదలచేయకుండా నూ ఆంధ్రలో స్థిరమైన ప్రభుత్వ స్థాపనకు కాంగ్రెసు పార్టీలో వారిని సహసభ్యుడుగ చేరనివ్వకుండానూ." ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గము చేసిన నిర్ణయమునుగురించి కూడ కార్యవర్గం చర్చించినట్లు తెలుస్తున్నది

ప్రజాసోషలిస్టు పార్టీవారి తీర్తాసంబంధ్యమ్యా ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం యేమి చేయగలదనగా కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు ప్రదేశ్ కాంగ్రెసు సంఘము వారికి ప్రజాసోషలిస్టు పార్టీవారి నిర్ణయంతో యెట్టి సంబంధమూ లేదని" అన్నారు

అంధ్రా కాంగ్రెసు వారులలో ప్రబలముగా వ్యతిరేకము పుట్టుచున్న అభిప్రాయమును బట్టి వీరందరికీ ప్రకాశంగారు తిరిగివచ్చి కాంగ్రెసులో చేరితే బాగుండునని ఉన్నట్లుతోస్తున్నది. "కార్యవర్గంలో ప్రతి ఒక్కరూ ప్రకాశంగారు కాంగ్రెసులో చేరితే బాగుంటుందని అనుకుంటున్నారు" అని ప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యదర్శి పత్రికా ప్రతినిధులతో చెప్పారు

ఇందుకు ఒక వేళ ప్రకాశం గారికి యిష్టంలేకపోతే ఆయన ఆంధ్ర దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం యేర్పడ్డానికి దారులు వేయడానికి యిష్టమైన విషయంగా కాంగ్రెసు శాసన సభ్యులు సభ్యులు కాంగ్రెసు పక్షంలో చేరితే అది కూడా కార్యవర్గంవారికి యిష్టమైన విషయంగా వుంటుందని మరి ఒక కాంగ్రెసు వాది అన్నారు

శ్రీ ప్రకాశం పంతులుగారికి ముఖ్యమంత్రి కావాలని వుంటే కనీసం శాసన సభా కాంగ్రెసు పక్షంలో చేరితేనే అది సాధ్యమౌతుందని కార్యవర్గం భావిస్తున్నట్లు తోస్తున్నది

ఆంధ్ర దేశంలో ప్రభుత్వ నిర్మాణం గురించి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము తీసుకొన్న తీర్మానాన్ని అంగీకరించింది

"ఆంధ్రదేశములో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శాసన సభా కాంగ్రెసు పక్షనాయకుడుగ అవలంబించిన చర్యలన్నింటినీ ఈ సంఘం ఆమోదిస్తున్నది."

"అంతేకాక రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వానికి కాంగ్రెసు శాసన సభా పక్షమునకు చెందిన సభ్యులే ప్రధానిగ వుండాలని ఈసంఘం కోరిస్తున్నది."

"కాంగ్రెసు అధిష్ఠాన వర్గము వారి ఆమోదానికి లోబడి రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వస్థాపనకు అవసరమగు చర్యలను తీసుకొనుటకు కార్యవర్గము శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి అధికారము కూడా యిచ్చింది."

ఇంకా యుద్ధం చేస్తున్న ధోరణిలోనే కొరియా సమావేశం జరగరాదు'

—ప్రధాని నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 ప్రపంచ సమస్యలు త్వరలో పరిష్కార మవుతవన్న విషయమై సందేహాలు పెరుగుతున్నవని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో విదేశీ వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ చెల్లడించారు

పరిష్కారం బొత్తిగా మందగతిని పెరుగుతోని, ఈ జాతిప్రజల, రాజకీయ పక్షాల ధోరణి చూస్తుంటే ఏదయినా జరగవచ్చు నని పిస్తున్నది కొన్ని కట్టి తోటల్లో మతంలోకూడా ఉత్తమ లక్షణాలేవీ లేకుండా కేవలం మతోన్మాదం విజృంభించినట్లుగా, ఇప్పుడు ఆ కేళాలు పెరిగిపోతున్నవి ఇటీవల కొరియా రాజకీయ సమావేశం ఏవిధంగా జరగాలి అన్న తర్జన భర్జనలు జరిగినవి సంప్రదాయబద్ధ (కాండ్ వేబుల్) దగ్గర మార్పులాలా, కొలబల్లమీదనా, పలకల బలమీదనా అని వాదోపవాదాలు జరిగినవి జరిగేదీ ఏ బలదగ్గరనయినా (ఏ పద్ధతిలో నయినా) అందులో పాల్గొనేవారు ఏ ఉద్దేశంలో పాల్గొంటారు అన్న అంశం ప్రధానమయినది ఇంకా యుద్ధం చేస్తుపోతున్న ధోరణిలో జరిగితేమాత్రం ఫలితం భిన్నంగా ఉండగలదు"అని ఆయన హెచ్చరించారు

"ఆ సమావేశంలో పాల్గొనాలని ఇండియా కోరలేదు ఇండియాకూడా పాల్గొంటే మంచిదని కొన్ని దేశాల ప్రతిపాదించినవి. దానిని నా దాపుగా యాభయ్యవ ఆసియా యాభయ్యవ యూరపూ ఆమోదించినవి కాని కొన్ని అమెరికా రాజ్యాల ప్రతిఘటించటంవల్ల కావలసిన సంఖ్యాబలం లభించలేదు అది అర్థంగా ఆసియాసమస్య ఇందులో ఆసియా ప్రజల అభిప్రాయాన్ని తిరస్కరించటం ఉచితమేనా?

కాని ఈ విషయాన్ని చాలా అగ్ర రాజ్యాలు కూడా గుర్తించినట్లులేదు ఆసియా దేశాలను ఇంక ఎంతమాత్రమూ ఉపేక్షించ వీలులేదనీ, ఆసియా అంతటిలోనూ విప్లవాత్మకమైన మార్పులు వచ్చివనీ వాటి గురించినట్లులేదు వీటిని గ్రహించకపోతే ప్రస్తుత ప్రపంచాన్ని సరిగా అర్థంచేసుకొనటం అసాధ్యం

చైనా సభ్యత్వం

ఇప్పుడు సమితిలో చైనాకు స్థానం ఇవ్వటమున్నది పోటీ రాజకీయాలలో చిక్కుకునిపోయి ఉన్నది ఫార్మోజా ప్రభుత్వ నిర్ణయం ఏదయినా అమలు జరుగుతుందని ఎవరయినా హామీ ఇవ్వగలరా? అది లేనప్పుడు, చైనాతరఫున మాట్లాడే హక్కులేనివారిని చైనా ప్రతినిధిగా నిలబెట్టటంలో అర్థం ఏమిటి?

చైనా కొరియా రాజకీయ విషయమై కొన్ని ఎదురు ప్రతిపాదనలు చేసింది సమావేశంలో మరికొంతకుంది పాల్గొనబడుతున్నదికాదు అక్కడి సమస్య తటస్థ దేశాలను పాలాన నిర్వహించటమా, లేదా అన్నదే తటస్థ దేశాలంటే చైనా ధ్యాన్నలను పక్షపాటు చేయగలదని ఆశించబడుతున్నది అని ఆయన వివరించారు.

దక్షిణ ఆఫ్రికా సమస్య

దక్షిణ ఆఫ్రికాలోని జాతి భేద ధర్మాన్ని గురించి కూడా నెహ్రూ ఈ సందర్భంలో మాటలాడారు ప్రస్తుతం కొన్ని కొన్ని ముఖ్యమైన సమస్యలు అంతర్జాతీయ రాజకీయ రంగంలో ఉత్పన్నమై, ఈ దక్షిణ జాతి వివక్షతనుగూర్చిన సమస్యను సమర్థవంతగా చేపట్టినట్లు కన్పించటంలేదు కాని ఈ సమస్య ప్రపంచాన్ని కదిపివేసే ప్రధాన సమస్యల్లో ఒకటిఅన్న సంగతిని ఎవరు ఎన్నడూ విస్మరించరాదు ఈ జాత్యహంకార సూత్రాన్ని ఆధారం చేసుకొని, ఒకజాతి తనకంటే మైన జాతులను బానిసలుగా చూస్తూవుంటే ఎలా? పాపం నుంచి తప్పిన కొంతమంది తెల్లజాతివారు ఉత్తమజాతివారని, తక్కిన వారు కాదని భావిస్తూవుంటే, ఇట్టి ఆధిక్యభావాన్ని పెంచుకొని, ఆసియాలో, ఆఫ్రికాలో బహుళజనం మీద తమ ఆధిపత్యాన్ని స్థిరంచేసుకోవాలను కలలు కంటూవుంటే, ఈ కలలను ఈ భావాలను, ఈమహాజాతి ఆధిక్యతలను తుదముటగా పోరాటం

(2-వ పేజీ చూడుడు)

రాష్ట్రపతి ఇంట దొంగతనం

పోలీస్ కుక్కల ద్వారా దర్యాప్తు

మదరాసు, సెప్టెంబరు 17 మదరాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారియింట్లో మౌంట్ రోడ్డు నందు నిన్నరాత్రి ఎవరో కిటికీ తొలగించుకొని పోయారని పోలీసులకు ఫిర్యాదు యివ్వబడింది - ఇదివరకువారియింట్లో ఒక వేళ చేతిగడియారము ఎవర్ సిల్వర్ పాత్రలు కూడా పోయాయని వారు తెలిపారు. పోలీసులు యీ దోపిడీ విషయమై ఆరా తీయటానికి పోలీసు కుక్కలను యిందుకు నియమించి దర్యాప్తు చేస్తున్నారు

"షేక్ అబ్దుల్లా ఎడారిలో ఇప్పట్లో జరగదు"

—బక్షీగులాం ప్రకటన

శ్రీనగర్, సెప్టెంబరు 16: షేక్ అబ్దుల్లాపరిస్థితులు మారేటంతవరకూ బందిఖానాలోనే వుంటారనీ, ఆయనను ఇప్పుడు విడుదలచేయడం సంస్థానక్షేమానికి మంచిదికాదనీ కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ ఇవ్వాళ అన్నారు.

అఖిల జమ్మూ-కాశ్మీర్ మహాసభ ప్రతినిధుల సమావేశం తమ మంత్రివర్గంలో విశ్వాసం వెల్లడిస్తూ చేసిన తీర్మానంపై ప్రసంగిస్తూ ఆయన ఈ మాటలన్నారు.

అబ్దుల్లా ప్రధానిపదవికి తగడనిపించారు తోటి మంత్రులముకూడా ఏమీ చేయలేకపోయినందున పరాజయంలో వారికికూడా భాగం వుంది పైగా

(2-వ పేజీ చూడుడు)

ఫ్రెంచి పోర్చుగీస్ స్థావరాలను సైనికాశ్రయాలుగాచేస్తేగట్టిచర్య

—నెహ్రూ తీవ్ర హెచ్చరిక

"న్యూఢిల్లీ సెప్టెంబరు 17: దేశంలోవున్న విదేశీ స్థావరాలనుగురించి మాట్లాడుతూ, ప్రపంచంలో గనుక యుద్ధం అంటూ వస్తూవస్తే అయితే వీటిని ఎప్పుడూ ఇండియా యుద్ధ స్థావరాలుగా మారనీయదని నెహ్రూ ఈ వందర్భ నేడు ప్రజాసభలో స్పష్టం చేశారు అట్టి సందర్భాలలో ఈ స్థావరాలను యుద్ధస్థావరాలుగా మారిస్తే మనం ఆ ప్రయత్నాన్ని అరికట్టడానికి గట్టి చర్య తీసుకొని తీరవలసిన అగత్యం కల్గుతుందని కూడా ఆయన విరచించారు

రష్యాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు

కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: రష్యా సర్వ సాధారణమైన వాణిజ్య సమూహాన్ని కుదుర్చుకోడాన్ని గురించి ఇప్పుడు అమెరికా ప్రభుత్వంతో సమాలోచనలు జరుగుతున్నట్లు కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ టి. కృష్ణమాచారిగారు నేడు పార్లమెంటు ప్రజాసభలో ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

ఐరోపా రాజ్యాలకు అమెరికా అణ్వస్త్రాలు ఇవ్వదు

వాషింగటన్, సెప్టెంబరు 16: అమెరికా తన మిత్రరాజ్యాలకు అణ్వస్త్రాలను సంపాదించుటగాని, ఎవరికీ ఇవ్వటంగాని చేయదని బ్రిటిష్ ప్రభుత్వం రక్షణశాఖ ఉద్యోగులకు నేడు పిలుపిచ్చారు.

ఇందుకు సరళతా సమస్యలు, రక్షణ సంబంధి నియమాలు కారణాలని, అందువల్ల ప్రస్తుతానికి అమెరికా అట్లాంటిక్ సంధిలంలోని తన మిత్రరాజ్యాలయిన బ్రిటన్, ఫ్రాన్సు అతిగాగల దేశాలకు ఈ అస్త్రాలను సప్లయి చేయడం వీలుపడదని ఈ ఉద్యోగులకు చెబుతున్నారు

సుస్థిర ప్రభుత్వస్థాపనకు అవసరమైన పట్టే అన్ని చర్యలు తీసుకొనటానికి ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షునికి ఈ సంఘం పూర్తి అధికారాలు ఇస్తున్నది"

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం తిరిగి ఆంధ్రరాష్ట్రం రాష్ట్రాలిక రాజధాని కర్నూలులో సెప్టెంబరు 30 తేదీన సమావేశమవుతుంది,

న్యాయబద్ధమైన జాతీయ వాదస్ఫూర్తి సమితిబలపర్చాలి

నిస్పృహకు, దౌర్జన్యానికి దారితీసే మార్గాలు అనుసరించరాదని శ్రీమతి విజయలక్ష్మి ఉద్బోధ

న్యూయార్కు, సెప్టెం 15: "ప్రపంచంలో విజృంభిస్తున్న జాతీయవాదపు న్యాయబద్ధమయిన కోర్కెలను సంతృప్తికరంగా పరిష్కరించటానికి మనం ప్రయత్నించి తీరాలి అంతేకాని ఇంకా నిరాశను కలిగించి దౌర్జన్యాలకు దారితీసే మార్గాలను అనుసరింద ప్రయత్నించకూడదు" అని ఐక్యరాజ్య సమితి నూతన అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు సమితి సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించింది.

(ఈమె ప్రసంగంలో కొంత విస్తృతపరచబడ్డది)

ఇంకా ఆమె ఈ విధంగా హెచ్చరికను చేసింది

"జాతి వైరుధ్యాలకు పరిష్కార మార్గాలను అన్వేషించి, చట్టాలు ద్వారాగాను, పద్ధతి ప్రకారము జరుగుతున్న జాతి విప్లవాలను ప్రతిఘటించి పోరాడాలి ప్రపంచంలో ఎక్కడ దారిద్ర్యముంటే, అక్కడ జాతిని తొలగించటానికి ప్రయత్నించి, సంపద, సమృద్ధి అనేవి సర్వత్రా ఉండవలసినవే కాని, అక్కడక్కడ మాత్రమే ఉండి పాధ్యం కాదని విరూపించాలి ఇంకా బలప్రయోగముతో ఆయుధాలను కనిపెట్టటానికి బదులుగా, ఉన్న ఆయుధాలను వ్యతిరేకిస్తూ టానికి ప్రయత్నించాలి శాంతిస్థాపనలో సహకరించి, ప్రపంచ ప్రజల జీవనస్థాయిని అభివృద్ధిచేయ ప్రయత్నించాలి వీటిలో మనం కొన్నిటిని సాధించినా, సమితి పట్ల మనపులు పెట్టుకున్న నమ్మకాలను బలపరిచినట్లవుతుంది"

భారత రాష్ట్రపతి అభినందన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: ఐక్యరాజ్యసమితి అధ్యక్షురాలికి ఎన్నిక అయినందుకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను అభినందిస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఒక సందేశం పంపారు ఆమె ఎన్నిక భారతదేశానికే పెద్ద గౌరవమని ఆయన అందులో తెలియజేశారు.

సింహళం విజయలక్ష్మి పండిట్ ఎన్నికకు చాలా సంతోషిస్తున్నదనీ కొలంబోలో ప్రభుత్వాధికారులు, ప్రతిపక్షపక్ష నాయకులు అభినందించారు.

'ప్రజలస్వాతంత్ర్యవాంఛ ఫలిస్తేనే ఇండోచైనాలో శాంతి సాధ్యం'

వియత్మిన్ బలాలతో పోరాటంవల్ల లభ్యంకాదని కాంబోడియా ప్రధాని

పారిస్, సెప్టెంబర్ 16: "ఆసియాలోనూ, ఇండోచైనాలోనూ శాంతిలభించాలంటే అది సంపూర్ణయుద్ధం కొనసాగించటంవల్ల సాధ్యపడదనీ అప్రాంతాల స్వాతంత్ర్య వాంఛ సఫలమై ప్రజలజీవితస్థితులు అభివృద్ధికావటంమీదనే అదిఆధారపడినదనీ మేమూ ఆసియాలోని కొన్ని తటస్థదేశాలూ విశ్వసిస్తున్నవి" అని కాంబోడియా ప్రధాని నొరోడామ్ సిహనుక్ కాంబోడియా రాజధానిలో ఉద్ఘాటించారు

కమ్యూనిజాన్ని జలప్రయోగంద్వారా కాంబోడియాలో స్థానించటానికి ప్రయత్నాలు జరక్కపోయి పట్టయితే, మేము వియత్మిన్‌లపైన జరిగే పోరాటంలో పాల్గొనదేలేదు అని సెహనూక్ ఇటీవలచేసిన ప్రకటనమీద స్పందించి, అమెరికన్ పత్రికలు చేసిన విమర్శలకు జవాబిస్తూ సెహనూక్ పైవిధంగా ఉద్ఘాటించారు

అయన అభిమర్శలకు తూలిధంగా జవాబిచ్చారు.

"కమ్యూనిస్టులు కాకి చేయకపోతే పోరాటంలో మేము పాల్గొనదేలేదని చెపుతూ, నేనొకమాట చెప్పి ఉన్నాను మాకు స్వాతంత్ర్యం లభిస్తే అది పీట్స్‌బర్గ్‌లో విశేషాలు కలిగిస్తుందని చెప్పి ఉన్నాను అంతేకాక, లావోస్ వీట్నాంలలో మాకు ఒప్పందాలు లేకుండా మాసేలల ఆప్రాంతాల్లో ఎట్లాపోరాడకని? కనీసం విడిచి బయటపోరాడేశక్తిమాకూ మాకులేదు

అమెరికా బెదిరింపు

"అమెరికా ఫ్రాన్సులు కాంబోడియాకు ఆర్థిక సైనికసహాయం కట్టిపెట్టే పక్షమని బెదిరిస్తున్నట్లు తోస్తున్నది అయితే మాకు విదేశాలసహాయంకన్నా మాస్వాతంత్ర్యమే ఎక్కువ బాంధవ్యం "టోంకిను ఖెల్లాలో పీట్స్‌బర్గ్‌లు పెద్దదాడి ప్రారంభించటానికి సిద్ధంగా ఉన్నట్లు ఫ్రెంచి సైనికకార్యాలయం నేడు ప్రకటించింది ఈప్రాంతంలో కమ్యూనిస్టులు గెలిస్తే అన్నయానియాలో వారికి తిరుగు ఉండదని ఆ ప్రకటన హెచ్చరిస్తున్నది

"కృష్ణా, గోదావరి అఖండ ప్రవాహాలు, కష్టించి పనిచేసే కర్షకప్రజ ఇవే ఆంధ్రకు పెద్దఅండ"

రాష్ట్రవిభజన సందర్భంలో అధికారులకు, ప్రముఖులకు జరిగిన విందులో రాజాజీ అభిభాషణ

ఆంధ్రప్రభుత్వంలో పనిచేయడానికి వచ్చే ఆంధ్రేతర ఉద్యోగులకు సంజీవరెడ్డిగారి హామీ

మద్రాసు, సెప్టెంబరు 19 "నిజీవము, సార్థకము, సంవత్సరము అయిన కృష్ణా గోదావరులు మీ సొమ్ము బలశాలురు, మంచి ఉత్సాహవంతులు, కష్టించి చెమటోడ్చి పనిచేసేటటువంటి రెండు కోట్ల కర్షకజనం మీ అండనున్నది భక్తిభావం మీ మట్టిలోనే ఉన్నది వీటన్నిటికి తోడు మీ అదృష్టవశాత్తు 'త్రివేదీ' అనే రత్నం రాజ్య పాలకుడుగా మీకు లభించడం మీ మహదాదృష్టమనాలి నూత్న రాష్ట్రం లభించినదనే నవచైతన్యం, నవోత్సాహం గల ప్రజానీకంతో, రక్తంలోనే భక్తిభావం నరనరానికి జీర్ణించిన, దీక్షాపరులతో, ప్రకృతిమే తల్లి కరుణించిన అఖండనదీ ప్రవాహాలతో కష్టించి పనిచేసే కర్షకకోటితో, ఆంధ్ర రాష్ట్ర సర్వతోముఖాభ్యుదయానికి మీరు కృషిచేసి మాకు ఆదర్శపురుషులు గాగలరనీ, దైవం మీకు సర్వాత్మనా తోడ్పడగలడనీ ఆశిస్తున్నాను" అని మద్రాసు ప్రభుత్వ ముఖ్యమంత్రి దక్షవర్తి రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం రాజాజీ హాలులో, తాము, ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్రరాష్ట్ర విభజన సందర్భంలో అధికారులకు, పురప్రముఖులకు, రాజకీయవేత్తలకు ఇచ్చిన అల్పాహారవిందు సందర్భాన మాట్లాడుతూ చెప్పారు

విందులో రాజాజీ కేరళ గవర్నరు శ్రీ ప్రకాశ్, ఆంధ్ర గవర్నరు కాబోవు శ్రీ త్రివేదిగారలు ఆశీనులయ్యారు వారిప్రక్కన మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాతాళ వెంకట రాజమన్నారు, నీలం సంజీవరెడ్డిగారలు కూర్చున్నారు మంత్రులు వ్యాయమూర్తులు, పుర ప్రముఖులు పలువురు విందుపవచ్చారు

నీలం సంజీవరెడ్డిగారు అతిథి బృందానికి స్వాగతమిస్తూ ఇల్లా చెప్పారు: "మద్రాసురాష్ట్రం విడిపోతున్న ఈ శుభసమయంలో నీబృందికి, రాజకీయ వేత్తలకు రాజాజీ అమూల్యమైన సలహా ఎంతైనా అవసరం. గతకాలములో వారిలో మేము ఏకీభవించని రోజులు ఉండిఉండవచ్చు. గాని 100 కి 99 పాళ్లు అనుభవసిద్ధము, అద్వితీయమూ అయిన వారి సలహాను కేరళ సహిమాచలపై ఉంటాము వారి సుహృద్భావాన్ని అమూల్యమైన సలహాను కొంతీస్తున్నాము పరిశిష్ట మద్రాసురాష్ట్రమున వారి కొంత పాత్రకూడ ఉన్నదో, మాకుఅంతే పాత్రకూడ ఉన్నది మీరు ఢిల్లీలోఉన్నా, ఇక్కడఉన్నా మరి ఎక్కడఉన్నా అవసరమైన మా పని పత్రాన్ని, పారధ్యాన్ని బంధుభావాన్ని మేము సర్వదా అభిలషిస్తూ ఉంటాము.

"ఆంధ్రులు, తమిళులు అన్నదమ్ములవంటి వారు ఒకరికొకరు తోడ్పడి వ్యవహరిస్తేనేగాని ఉభయులూ వృద్ధిపోగలరు ఆంధ్ర రాష్ట్రానికి పరస్పర సిద్ధంకాలి ఎటి ధియసంజేహాలు అవసరం లేదనీ, వారిని అత్యంతాదరంతో చూడగలమనీ, కనీసం ఆంధ్రులతో ఏమాత్రం గౌరవాన్నా చూడగలమనీ అభయ మిస్తున్నాను గవర్నరు కాబోయే త్రివేదీగారి పక్షాన, సలహా సంఘ సభ్యులైన శ్రీ నెట్టి విశ్వనాథం గారు లక్ష్మన్నగారల పక్షాన నేనీ హామీని ఇస్తున్నాను రాజాజీ సలహాను మేము సదా అర్థిస్తూ ఉంటాము వారికి ఈ సందర్భంలో విశ్రాంతి నివ్వము"

శ్రీ దక్షవర్తి రాజగోపాలాచారిగారు మాట్లాడుతూ ఇల్లా చెప్పారు: "ఇంకా రాష్ట్ర విభజన జరగలేదు కర్నూలులో రాష్ట్ర అవతరణ మహోత్సవము ఒక చారిత్రక ఘట్టముగా గలదు ఇతర సందర్భాలు గూడా ఉండకలవు అందువల్ల ఇప్పటినుంచే మనం పిడ్కోలు భావంలో పడిపోవనవసరం లేదు ఇంకా కొంతకాలం కలసి మనం సంతోషంగా కాలం గడపవలసి ఉంది తర్వాత విభజన అనే మిథ్యాభావం ప్రవేశిస్తుంది బలమైన కేంద్రప్రభుత్వం ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ విభజన అనేది నూటికి నూరు పాళ్ళు మిథ్య అనే చెబుతున్నాను సంజీవ రెడ్డిగారుగాని, త్రివేది గారుగాని ఈ రెండు స్వతంత్ర రాష్ట్రములుగా ఉండకలవని అన్నట్లే, అది కేంద్రులు అభిలషించి కలుల అది భగ్నమైతే పెద్దమనిషిమాట లో పైపోయినట్టే

ఆంధ్రరాష్ట్రానికి వెళ్లేవారు ప్రతివారు పూర్ణ విశ్వాసంతో వెళ్ళాలి అయితే సామాన్యంగా వీళ్ళందరికి రక్షణ ఉండాలి అంటే రాజకీయ వత్తిడి, ప్రేరణలకూడదు అది వస్తే అధికారయంత్రం దెబ్బతింటుంది ప్రభుత్వ సిబ్బంది శాశ్వతమయినది భద్రంగా, రాజకీయపు టొత్తిడులకు లక్ష అతీతంగా ఉండకపోతే పరిపాలన కూలిపోతుంది. లేకపోతే ఎవరు అధికారంలోకి వచ్చినప్పుడు వారి సిబ్బంది తెచ్చుకొని వారుపోయేప్పుడు వాళ్లను తరలించుకు పోవచ్చు పనవచ్చు"

"బ్రిటిషు ప్రజాస్వామ్యము అంతా దక్కగా, ఉత్తి మొత్తముగా పనిచేయడానికి అక్కడ సిబ్బందికి ఉన్న రిక్షణకారణం కాపనవధిలోని వారు, బయటివారు ఉద్యోగులపై పడిడి లేరాదు ప్రభుత్వయంత్రాంగం పవిత్రమైనది. ఒకళాళతో మరొక కాళ్ళగాని, వ్యాగ్రు, కార్యా, కాళులు గాని, ఇతరమైన జోక్యములగాని గూడదు ఒకరికొకరు గౌరవించుకోవాలి"

"పంజీవరెడ్డిగారు పలహా కోరి పంపుకు వారు తీర్మం చేసుకోవంత సలహా ఇచ్చాను (నవ్వు) ఆంధ్రులకలతి చెంద వలసిరంలేదు ఆంధ్ర రాష్ట్రము చిన్నబిడ్డ పుట్టింది. చిన్నబిడ్డను ఎంతో ప్రేమతో పాలు పెంచుతాము ప్రతిఎలిమెంటరీ స్కూలు మేడపు దగ్గిరనుంచీ "మన దేశం, మన దేశాన్ని బాగుచేసుకోవాలి, మంచి బుద్ధులు అలవరచుకోవాలి, కష్టపడి పనిచేయ్యాలి" అని చెపుతాడు ఈగా తిదనం పాలే పరిశిష్ట రాష్ట్రం కలతి ఆంధ్రకు బాధ్యము, విస్తృతి కలుగుతుంది నూత్నంగా ఏర్పడే రాష్ట్రం చైతన్యవంతమై, నవోత్సవమై, దినదిన ప్రవర్తమానం అవుతుంది నూత్నరాష్ట్రాన్ని పంపకాల భాగ్య విలసితం చేసుటానికి ప్రతి ఆంధ్రుడూ కంకణం కట్టుకు పని చేయాడు"

"మాడండి ఉదాహరణకు కర్నూలు ఎవరైనా అ పూరు పేరు విన్నవాళ్ళకు బొయారాళ్ళ బట్టి పనికి రాని పల్లెగ్రామం. కేంద్రరెడ్డిగారు ఇక్కడిలేరు గనుక వారు ధియంశేను (నవ్వు). అయిన ఒప్పుకోరు. ఈ జాతు రాష్ట్ర అవతరణకు అది రాజధానియై, రాత్రిం బవళ్లు అక్కడ పనాహాలు జరుగుతున్నవి"

"నజీవము, పార్థకము అయిన కృష్ణా గోదావరులు మీ సొమ్ము అంతకన్న మహాదాగ్యమేమి కావాలి అంతకన్న ఆస్తి అప్పుల ప్రభావం లేనే లేదు రెండు ఇదులు ఇస్తే మీకాలి ఏమి ఇవ్వక పోయినా ఫర్వాలేదు" అని మీ భాగ్య కారకాలు 50, 60 ఎండ్లకు వాట విజ స్వరూపాన్ని ప్రదర్శించినా, వాటిని మీరు సరిగ్గా వినియోగించు కోవాలని మొన్న గోదావరి పరదేశం పాలం చెప్పింది. ఒక్క ఉత్తర ప్రదేశాలో గంగ, బెంగాల్‌లో కొంత తప్ప ఇలువంటిదీ సంపద భారతావనిలో ఎక్కడా లేదు నీరు ఎక్కించడానికి తింటాలు పడనవసరం లేకుండా ఆ పదుల నీరులు పొలాల్లోకి వచ్చి కూర్చుంటుంది ఆ ప్రాంతాలు ధాన్యాగారాలు పరదరాకుండా రక్షించుకొని అవి మన యిజమానులవి మనం వాటి యజమానుల మనీభావించి, వాటిని గౌరవించి, ఆదరించి, పద్ధతి యోగం చేసుకుంటే అంతకన్న కొలనిక జిమిక్కే

"అంతేగాదు జనాభా సంగతి చూడండి, రెండుకోట్ల జనాలు రైతు ఉత్సాహవంతులు కష్టించి చెమటోడ్చి పని చేసేవారు ఇల్లాంటి అంగబలం, అర్థబలం ఉంది ఇక దక్షిణదేశం శంకరాచార్యులు జాది ఆచార్య పుంగవులకు ఆలయాలు పుట్టినిలయాలు, భక్తకోటికి ఆంధ్రదేశం ఆలవాలము. రామానుజులకు తిమళ దేశమువలన్న ఆంధ్రదేశంలో శిష్యపరంపర అధికంగా ఉంది. తిమళ దేశాలయాలకు వచ్చేది ఆంధ్రయాత్రికులే ఆంధ్రులకభక్తిభావం హెచ్చు"

"తెనుగువారికి మంచి కవిత్వము, చక్కని పాటలు, సంగీతము ఉన్నది ఏడుపు పాటలుగాదు. పుష్కలమైన పదులు, అమోఘమైన అంగబలం, చక్కని పదార్థాలు, పాటలు, సంస్కృతి, మీ సొత్తు పరిశిష్టరాష్ట్రంలో తమిళుండేలోతిపుట్టి పాతపురాణంగా ఉంటుంది. ఎక్కడ చూచినా స్వార్థం, పదవైతిన్యంలో తొణికిసలాడే ఆంధ్రులనుచూచి, మనం అల్లా వర్తించాలని నేను చెప్పేటు మీరు మెలగాలి"

"దానికితోడు రాజ్యపాలకుడుగా త్రివేది మీకు లభ్యమైనారు అంతకన్న ఉత్తమము మీకు లభించి ఉండదు ఆయనగారే మరొకరుకువచ్చి వుంటే జాప్రకారం అంతకంతగా నే ఉండేదేమో చిత్రతుది, చాకచక్యం, పాండిత్యం సద్గుణతేజోపుంజమాయన రత్నం లాంటవారు అల్లా అంటున్నారని శ్రీ ప్రకాశ్ మీరు పుచ్చుకొని త్రివేదీని మాకిమ్మంటున్నారని అనుకోకండి అక్టోబరు 1 వ తేదీ ఆంధ్రరాష్ట్ర అవతరణతప్పి అయినకు కలలోగూడా పరిస్మరణలేదు ఆంధ్రరాష్ట్రం పైకి రావాలని కోరుతున్నాను"

మదరాసు, సెప్టెంబరు 16 పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ బాబు రంగారెడ్డిగారి సమార్థ పదవ్యవతి ఇవ్వాళ ఇక్కడ పనిపోయింది అమె అయిదవ ఫారము చదువుతూ వుంది.

పంతులుగారికి మూడు మార్గాలు

(1 వ పేజీ తరువాయి)

ఆధారంగా కాంగ్రెసులో కొయలిషన్‌లో చేరవచ్చు (3) అంగీకృత కార్యక్రమం ఆధారంగా కొయలిషన్ ఏర్పాటు చేయకుండా కొన్ని పరతులపై కాంగ్రెసును బలపరచడానికి అంగీకరించవచ్చు పార్టీసభ్యుడుగా మాత్రమే ఆయనకు ఈ విషయాధికారం ఇవ్వడమైంది మా పార్టీకి ముఖ్యమంత్రిత్వం కావాలని కూడా లేదు కాని కొయలిషన్ పార్టీతను కాయకు వి ఎన్నుకోవాలి కొయలిషన్ పార్టీకి ప్రకాశం పంతులుగాదు కాకుడుగా ఎన్నుకోబడకపోతే మా పార్టీ కొయలిషన్‌లో నుంచి తప్పుకోదు

'యేమి జరుగుతుందో చూదాం'

మద్రాసు సంతరంగ్రప్రకాశం పంతులుగారిని కలుసుకొని తీర్మానం గురించి ఏమి చెబుతారని అడగగా ఏమీ చెప్పనుంటూ, 'ఏమి జరుగుతుందో చూదాం' అని మాత్రం అన్నారు. శుక్రవారం కాదు ఇక్కడినుంచి బయలుదేరి కార్లోగా కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూగారు, మరికొందరు నాయకులనూ కలుసుకొంటామన్నారు

ప్రజా హా. కార్యవర్గ మద్రాసు రాష్ట్రం రెండుగా జరుగుతుంది ఇవ్వాళే మద్రాసులో శ్రీ ప్రకాశ్ నాయకత్వ, సుచేతా కృపలానీ, ఎన్ జి గోరే, శేలప్పన్, పాటిల్, మధూ దండవతే, ఎన్ ఎన్ ద్వివేదీ పాల్గొన్నారు.

"ఆంధ్రపత్రికా విశేషరి ఇల్లా వ్రాస్తున్నారు: పార్టీ కార్యకర్తలమంతా విడుదల పొందాలన్న ప్రకాశంగారి ప్రయత్నాన్ని పార్టీ కార్యవర్గం అంతా కూడా ప్రతిఘటించినట్లు తెలిసింది ఒక వ్యక్తియొక్క ఆకాంక్ష దేశీయ కార్యవర్గ సమావేశంలో ప్రధాన చర్చనీయాంశం కావడం కొంతమంది సభ్యులకు బాధ కలిగించింది

ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి పి వి జి రాజాగారు ముందుకు వారి ఏర్పరచినటయే ఇటువంటి విడుదలకు కార్యవర్గం ఆమోదిస్తే పార్టీకి రాజీనామా ఇస్తామన్నారట.

కార్యవర్గంలో బహు సంఖ్యాకులు కొయలిషన్‌కు కూడా విముఖులుగా వున్నట్లు తెలిసింది కృపలానీగారి వంటి అభిప్రాయం ప్రకటించడమే ఒకరోజా అగవలసిందని విజ్ఞప్తి చేశారట. కాని కార్యవర్గం తీర్మానాన్ని వెంటనే విడుదల చేయవలసిన నిర్ణయించి, ఆ ప్రకారం చేసింది

మద్రాసాంతరం ప్రకాశం పంతులుగారు గిరిగారినీ, కిడ్వాయిని కలుసుకొన్నారని తెలిసింది నెహ్రూగారు కూడా కలుసుకొన్నారట.

కాంగ్రెసేతర మిశ్రమ మంత్రివర్గం

ఆంధ్ర కమ్యూనిస్టుల తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 16: ఆంధ్రరాష్ట్రానికి కనీస కార్యక్రమం ప్రాతిపదికగా కాంగ్రెసేతర మంత్రివర్గమేర్పరచటం తమ కార్యక్రమం ప్రజాస్వామిక పక్షాలన్నీ సమైక్యమై కాంగ్రెసేతర మిశ్రమ మంత్రివర్గ మేర్పరచవచ్చని ప్రజాభ్యుదయం దృష్ట్యా అటువంటి మంత్రివర్గంగా ఏర్పడడం చాలా అవసరమని అన్నారు. అటువంటి మిశ్రమమంత్రివర్గం మేర్పరచే విషయంలో ఆంధ్ర రాష్ట్రపరిధిలోని కాంగ్రెసేతర పక్షాలన్నింటితో సహకరించడానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగావున్నదన్నారు

కాంగ్రెసేతర మంత్రివర్గ మేర్పరచే విషయంలోను, అభ్యర్థుల ఒకటవ తేదికి పూర్వమే ఆంధ్రశాసనసభ్యులు సమావేశమై మేల్పాటు చేసి ఆంధ్రరాజధాని సమస్యను పునఃపరిశీలించి శాశ్వతంగా పరిష్కరించే విషయంలోను కమ్యూనిస్టుపార్టీ వీలైనంతి ఎక్కువ మంది ఆంధ్రశాసనసభ్యుల సహకారం రాబట్టుకోవడానికి కృషి చేస్తున్నదని కూడా సుందరయ్యగారన్నారు

ఈసారు వేళానికి ఆంధ్రశాసనసభ కమ్యూనిస్టు పార్టీవారుకూడు శ్రీ టి టి వాగిరెడ్డి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ఎమ్ బసవపున్నయ్యగారలుకూడా వచ్చారు

ఆంధ్రరాష్ట్ర మేర్పడుతున్నందుకు తమ తీర్మానం ఆంధ్రులను అభినందించుతున్నది. ఆంధ్రుల జీవితంలో బహుకాలానికి ఇది ప్రారంభమని కూడా ఆ తీర్మానంలో వున్నది ఆంధ్రరాష్ట్రోద్యమంలో అసువులుబాసిన మృతివీరులకు ఆతీర్మానంలో జోహారులర్పించారు విశాలాంధ్ర యేర్పడి, ఆంధ్రలోని ఖనిజవస్తు సంపదంతా సక్రమంగా వినియోగంలోకి వచ్చినప్పుడు ఆంధ్రుల అభివృద్ధి పూర్తిగా కొద్ది పరిమాణంలోనూ జరుగుతుందని ఆ తీర్మానం సూచిస్తున్నది. (పి టి ఐ)

అబ్దుల్లా విడుదల ఇప్పట్లో జరగదు

(1 వ పేజీ తరువాయి)

ఆయన రాజకీయకార్యక్రమం దేశానికి ముప్పుతెచ్చేదిగా వున్నందున, దేశక్షేమంవిమిత్తం మేము విడుదలచేయలేదు అనికూడా చెప్పారట.

నవకాశ్మీర్ జిందాబాద్ అని నినాదాలతో జాల్లురోజులుగా జరుగుతున్న ఈ సమావేశం ఇవ్వాళే ముగిసింది. (నిన్న రాత్రే ముగిసిందని వేదవార్తాసంస్థల పొరపాటు) సమావేశాన్ని సమాప్తిచేస్తూ అక్షీ ప్రతినిధులు మహాసభను పూర్తిగా బలపరిచి, నవకాశ్మీర్ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు మన పుణ్యం పండేరోజు ఇక ఆలస్యం కాలదు కష్టాలన్నీ గడించి గట్టెక్కగలమా మనం మన రాష్ట్ర రక్షకులమాని విశ్లేషణలం కాము మన అంతరంగిక వ్యవహారాలలో విదేశీయులకోర్కాన్ని ఎంతమాత్రం సహించం మనస్వాతంత్ర్యసంరక్షణకు కడవరకు పోరాడతాం అని ఆయన అన్నారు

తీసారు వేళంతో కాశ్మీర్ ప్రభుత్వంలో అకస్మాత్తుగా వచ్చినమార్పు వల్ల మహాసభ కార్యకర్తలు మనస్సులలో ఎర్పడిన అనుమానాలూ, ఆందోళనలు తప్ప అన్నీ తీరిపోయాయని ఇందులో పాల్గొన్న ప్రముఖ ప్రతినిధులూ, మహాసభ నాయకులూ అన్నారు.

జనరల్ పారంగం తిప్పు వనివత్వరలో ప్రారంభమై రెండేండ్లలో పూర్తి అవుతుందని బక్షీ ఇవ్వాళే అన్నారు. పంగ్రాంచుంచి జారాము లాపు 7 మైళ్ల వరదకాలువ త్వరలో తవ్విస్తామన్నారు. ఆరోగ్య మంత్రి శ్యామలాల్ కరఫ్ కి స్త్రీ చికిత్సలకు ప్రజలవద్ద చార్జీ పుచ్చుకోబడదని ప్రకటించారు మారుమూల ప్రాంతాలలో కూడా ఆస్పత్రులు పెట్టించి, వైద్య సదుపాయాలు చేస్తామన్నారు.

1947 లో పాకిస్తానీ ముష్కరుల చేతులలోమృతి చెందినమన్సూల్ షీర్వానీ ప్రభృతుల స్మృతిచిహ్నాలు కలిగి వున్నయం అలా తలలో వున్నదని బక్షీ అన్నారు పరమతి సంఘాలకు రైతులు చెలిందబలసిన ఋణాలను దాదాపు 17 లక్షల మేరకు మాఫీ చేశారు.

కొరియా సమావేశం: నెహ్రూ హితవు

(1 వ పేజీ తరువాయి)

సాగించేకక్షులు ఈప్రపంచంలో చాలా వున్నాయి తుక్కక్షులు ఇట్టి భావాలను ఎదిరించి పోరాటం సాగించి తీరుతాయి అన్నారు

ఇక తమ ఈ ప్రపంచాన్ని ముగిస్తూ పండిత నెహ్రూ సర్వ సాధారణంగా వున్న ప్రపంచ పరిస్థితినంతా సంక్షిప్తంగా సమీక్షించారు. ప్రపంచంలో బహుళ సంఖ్యాకమైన జనం శాంతిని ఆకాంక్షిస్తున్నది అందులో అనుమానం ఏమీ లేదు ప్రపంచంలో ప్రతి దేశంలోను శాంతిని వాంఛించే జనం అధికంగా వున్నారు అయితే ఈ సద్భావ జరిగిన కొన్ని కొన్ని ఉదంతాలను చూచి జనమన్నవి చిలుకుతుంటుంది నాకు శాంతి ఉన్నది ఇంతలో పొద్దుగుపుతుందా అన్న అనుమానం కల్గుతున్నది. కాని అందుకు అవకాశాలు పూర్తిగా రద్దు అయిపోయినవాయని నా భావంకాదు ఆ పున్న అవకాశాలు ఏమిటో వాటిని భాగా వినియోగించుకొని మనం శాంతి కృషి చెయ్యాలి. ప్రపంచ రాజకీయ వేత్తలను చూస్తూనా వారు పరాజయాలను పెంచుకొని, మతసంబంధమైన పూర్వపు పిడివాదాల్లాగా విగిసి కూర్చుంటున్నారు పూర్వపు ఆ పిడివాదాల్లో మతం అన్నది నాన్నవుంటేది ఇప్పటి ఈ పిడివాదాల్లో ఏమీలేదు. అని నెహ్రూగారు అన్నారు

కాశ్మీర్‌తో భారతదేశ సంబంధం

తూర్పుపాకిస్తాన్ లీగు కార్యవర్గ తుళ్ళింకలు

ఢాక్కా, సెప్టెంబరు 16: భారతదేశం కాశ్మీర్ అంతరంగిక వ్యవహారాలలో అనవసర జోక్యం చేసుకొంటున్నదనీ, ప్రజాభిమతానికి విరుద్ధంగా బలవంతంగా తన అధీనంలోని కాశ్మీర్ ప్రాంతాలను వదలకుండా వుండడానికీ, న్యాయము, విచ్ఛిన్నీకము అయిన జనాభ్యర్థనకరణ జరగకుండా చేయడానికీ ప్రయత్నిస్తున్నదనీ తూర్పుపాకిస్తాన్ ముస్లిం లీగు కార్యవర్గం ఇవ్వాళే ఒక తీర్మానం చేసింది కాశ్మీర్ పాకిస్తానులో చేరాలనీ, కాశ్మీరీల విముక్తికై తూర్పు పాకిస్తానీలు తమ శక్తి మేరకూ పోరాడతారనీ, కాశ్మీరీలకు స్వయం నిర్ణయ హక్కు సంపాదించేందుకూ, భద్రమైన జనాభ్యర్థనకరణం జరగడం కోసం వారి ప్రయత్నాలకు పెల్లగిస్తే కాశ్మీర్ అంతరంగికం తమ అధీనంలోకి వస్తుందనీ తీర్మానంలో వుంది

ముఖ్యమంత్రి, కాశ్మీరు లీగు అధ్యక్షుడూ అయిన నూరుల్ అమీన్ తీర్మానంపై మాట్లాడుతూ భారతసేనలను కాశ్మీర్‌కు ఆహ్వానించింది ప్రజాప్రతినిధి కాని జోగ్రా మహారాజు కనక ఆ సేనలకు అక్కడ వుండేందుకు న్యాయమైన హక్కు లేదన్నారు కాశ్మీర్ ప్రజల విముక్తికై ఏ త్యాగం చేయటానికైనా పాకిస్తాన్ సిద్ధమేయన్నారు.

పాకిస్తానకు కాశ్మీరక రాజ్యాంగం తయారుచేయాలనే ప్రయత్నాలను ప్రతిఘటించి 1954 జూన్ నాటికి పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తు సభ్యులను కోరుతూ మరో తీర్మానం చేశారు.

ఫిజీ భూకంపంలో ఇద్దరు భారత బాలికల మరణం

సువా, సెప్టెంబరు 16: ఫిజీ ద్వీపంలో భూకంపంతల దనిపోయిన కేసులు 11 ఏండ్ల వయస్సుగల భారతీయురాలైన బాలిక కూడా ఒక అమె వుంది

ఈ బాలిక మొదటి భూకంపంతల్లో దిగ్భ్రమనుపొంది, అనంతరం జ్వరాన్ని తిప్పుకోలేక దనిపోయింది

ఈ మెగాక భారతీయురాలైన ఇంకో పసిపిల్లకూడా ఈ సందర్భంలో దనిపోయింది ఈ పసిది ఉప్పెనలో కొట్టుకుపోయింది.

అడనపురాజకీయ సంఘం

సమితి నిర్ణయం

అనుబంధసంఘాల ఎన్నికలు

న్యూయార్క్, సెప్టెంబరు 16: ఈనెలకు మూడులుగా ఉండే రాజకీయ సంఘమే కాక, మరొక అదనపు రాజకీయ సంఘాన్ని కూడా నెలకొల్పటానికి సమితి సర్వసభ్య సమావేశం నిశ్చయించింది

సమితి అధ్యక్షుపదవికి నిన్న ఎన్నిక అయిన వెంటనే విజయలక్ష్మి పండిట్ నిర్వహించిన మొదటి అధికారచర్య ఇది ఈ ప్రతిపాదనకు లక్ష్మి అభిప్రాయాన్ని తెలుప బలపరించని కోరి, నోటిమాట కోటుద్వారా ఆ ప్రతిపాదన వెగ్గిపట్లు ఆమె ప్రకటించింది.

సమితి ఈనెల ముల్లా సమావేశమై సమితి అనుబంధ సంస్థల అధ్యక్షుల ఎన్నికకు ఉపక్రమించింది.

సాధారణ రాజకీయ సంఘానికి అధ్యక్షుడుగా బెల్జియం ప్రతినిధి పాల్ లాంగెన్ హాల్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు ఆయన ఒక్కడే అభ్యర్థిగా నిలబడ్డారు. ఇట్లాగే అదనపు రాజకీయ సంఘాధ్యక్షుడు పదవికి కాల్యాడార్ ప్రతినిధి డాక్టర్ మిగ్యేల్ ఉర్క్విడియా ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు.

ఆర్థిక సంఘానికి యుగోస్లావ్ ప్రతినిధి లియోనాటోవ్ ఎన్నిక అయినారు (51-9) కిందటి సంవత్సరం అధ్యక్షుడు జరిగోఫెర్ ముల్లా ప్రతిపాదించింది కాని అయినకు 9 వోట్లే అనుకూలంగా వచ్చినవి. సమితి సాంఘిక వ్యవహారాల సంఘానికి కెనడా ప్రతినిధి బార్టీ లేండ్స్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. జడ్జిల కమిటీకి ఇరాక్ ప్రతినిధి ఆసఫ్‌అలీ ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు.

ధర్మకర్తృత్వ సంఘానికి బెల్జియం ప్రతినిధి డాక్టర్ లాంటేయిగా పెరెజ్, న్యాయసంఘానికి బొలీవియా ప్రతినిధి కాస్ట్రో ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు.

సమితి ఉపాధ్యక్షులుగా తొలిండేళ్ల ప్రతినిధులు ఎన్నికయినారు- అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, చైనా (కొమింటాంగ్), మెక్సికో, ఇజ్రేల్

పాకిస్తానకు 80 వోట్లే కావటంవల్ల ఎన్నిక కాలేదు

ఈ 7 గురు ఉపాధ్యక్షులు కాని 7 అనుబంధ సంస్థల అధ్యక్షులు కలిసి సమితి పాలక్య సంఘంలో ఉంటారు. పాలక్య సంఘం ఈనెల సమావేశమై సమితి యొక్క కార్యక్రమం చర్చిస్తున్నది.

కాశ్మీర్‌తో భారతదేశ సంబంధం

తూర్పుపాకిస్తాన్ లీగు కార్యవర్గ తుళ్ళింకలు

ఢాక్కా, సెప్టెంబరు 16: భారతదేశం కాశ్మీర్ అంతరంగిక వ్యవహారాలలో అనవసర జోక్యం చేసుకొంటున్నదనీ, ప్రజాభిమతానికి విరుద్ధంగా బలవంతంగా తన అధీనంలోని కాశ్మీర్ ప్రాంతాలను వదలకుండా వుండడానికీ, న్యాయము, విచ్ఛిన్నీకము అయిన జనాభ్యర్థనకరణ జరగకుండా చేయడానికీ ప్రయత్నిస్తున్నదనీ తూర్పుపాకిస్తాన్ ముస్లిం లీగు కార్యవర్గం ఇవ్వాళే ఒక తీర్మానం చేసింది కాశ్మీర్ పాకిస్తానులో చేరాలనీ, కాశ్మీరీల విముక్తికై తూర్పు పాకిస్తానీలు తమ శక్తి మేరకూ పోరాడతారనీ, కాశ్మీరీలకు స్వయం నిర్ణయ హక్కు సంపాదించేందుకూ, భద్రమైన జనాభ్యర్థనకరణం జరగడం కోసం వారి ప్రయత్నాలకు పెల్లగిస్తే కాశ్మీర్ అంతరంగికం తమ అధీనంలోకి వస్తుందనీ తీర్మానంలో వుంది

ముఖ్యమంత్రి, కాశ్మీరు లీగు అధ్యక్షుడూ అయిన నూరుల్ అమీన్ తీర్మానంపై మాట్లాడుతూ భారత సేనలను కాశ్మీర్‌కు ఆహ్వానించింది ప్రజాప్రతినిధి కాని జోగ్రా మహారాజు కనక ఆ సేనలకు అక్కడ వుండేందుకు న్యాయమైన హక్కు లేదన్నారు కాశ్మీర్ ప్రజల విముక్తికై ఏ త్యాగం చేయటానికైనా పాకిస్తాన్ సిద్ధమేయన్నారు.

పాకిస్తానకు కాశ్మీరక రాజ్యాంగం తయారుచేయాలనే ప్రయత్నాలను ప్రతిఘటించి 1954 జూన్ నాటికి పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తు సభ్యులను కోరుతూ మరో తీర్మానం చేశారు.

ప్రకటన

5 వ నెంబరు ఫారము

మద్రాసు టౌనుప్లానింగు రూల్సు 34 (a) రూలు ప్రకారము ఒకటవ ప్రకటన నోటీసు

8-9-1953వ తేది మున్సిపల్ ఆఫీసు నోటీసు బోర్డుమీద ఈ క్రింది ప్రకటన ప్రచురింపబడింది

(1 నెంబరు పూర్తిపాఠం ఈ క్రింది పొందుపరచబడింది)

4 వ నెంబరు ఫారము

(మద్రాసు టౌను ప్లానింగు రూల్సు 88 (a) రూలు ప్రకారము) 10 వ సెక్షనుక్రింద ఒకటవ నెంబరు ప్రకటన

20-6-1953 వ తేది సమావేశములో 9 వ సెక్షను ఒకటవ సబ్‌సెక్షన్ క్రింద మునిసిపల్ కౌన్సిలు ఈ క్రింది తీర్మానమును ఆమోదించిన దని మద్రాసు టౌను ప్లానింగు అక్టు 1920 (మద్రాసు అక్టు VII 1920) 10 వ సెక్షను క్రింద ఇందు మూలముగ ప్రకటింపబడినది.

"మద్రాసు టౌను ప్లానింగు అక్టు 1920 సెక్షను 9 (1) క్రింద (మద్రాసు అక్టు VII 1920) ఈ క్రింది వివరించిన ప్రదేశములకు టౌను ప్లానింగుప్రణాళిక తయారు చేయుటకు నిశ్చయించినది."

వెంకటేశ్వరపేట ఏరియా

టౌను ప్లానింగు ప్రణాళిక

కూర్పు:-గాంధీ రోడ్డు

దక్షిణము: పాడుపడిన కోటేటి కాలువ పడమర,-కాశేశ్వరం గ్రామం కాలువ

సర్వే నెంబరు 388, 400, 401, 406A, 407, 386, 372 బొల్లవరం గ్రామం, సర్వే నెంబరు 614

ఉత్తరము :మదూరు కాలువ

పరిమితి:- సుమారు 130 ఎకరములు

2 ప్రణాళికలో చేర్చబడిన ప్రదేశముయొక్క స్థితము (1 వ నెంబరు పటము) మున్సిపల్ ఆఫీసులో, ఆఫీసు పని చేయు వేళల్లో తనిఖీ చేయవచ్చును

(3) జి శ్రీ హరిరావుదొరి, మునిసిపాలిటి ఎగ్జిక్యూటివు అధికారి మునిసిపల్ ఆఫీసు, ప్రొద్దుటూరు, 8-9 1953.

3 ప్రధాన అధికారులవల్ల గాని మునిసిపల్ కౌన్సిలుయొక్క గాని అనుమతి లేనిది 1920 సంవత్సరం మద్రాసు టౌను పొనింగు అక్టు 17 వ సెక్షనుక్రింద కట్టడ నిర్మాణము గాని, కట్టడ నిర్మాణమునకు పని ప్రారంభిముగాని, ప్రణాళికలో చేర్చబడిన ప్రదేశములో కంట్రాక్టు పనులు అనులు జరుగుటగాని జరుగకూడదు

4. 1920 వ సంవత్సరం మద్రాసు టౌను ప్లానింగు అక్టు 28 వ సెక్షనుక్రింద ప్రణాళిక తయారు చేయునప్పుడు ఏ ఆస్తి విలువ హెచ్చి అస్తివిలువ హెచ్చే అవకాశమున్నను (14 వ సెక్షనుక్రింద ప్రభుత్వ ఆమోదము పొందిన ప్రణాళిక ప్రకటించిన తరువాత) ఆయా సంవత్సరములకు ఆస్తి కొక్కదారుని దగ్గరనుంచి ప్రతి సంవత్సరము ప్రణాళికలో విధించిన రేటుప్రకారము అభివృద్ధి విరాళము వసూలు చేయుటకు (Betterment Contribution) అధికారులకు ఏ ఆస్తియైనా ఆ అభివృద్ధి విరాళము బాకీపడుటో 25 వ సెక్షను (1) వ సబ్ సెక్షను ప్రకారము ఆ ఆస్తినుంచి ప్రభుత్వములో వసూలు చేయు హక్కుగలదు కాని ప్రభుత్వమునకు బాకీపడిన రిసిన్యూ ముందు వెలించి, తరువాతి అర్థ సంవత్సరాయిదాల పైన ఆ సంవత్సరమునకు ఇవ్వవలసిన అభివృద్ధి విరాళములో సగము మొత్తము చెల్లించవలెను.

4 మద్రాసు టౌను పొనింగు రూల్సు 66 వ రూలు ప్రకారము

(1) 10 వ లేక 12 వ సెక్షను ప్రకారము ప్రకటన ప్రచురించిన తరువాత ఎవరైనను తమ ప్రదేశము (Premises) ఎవరి పేరనైనను మార్చి యుండల, అట్టి మార్పు, ఎవరి పేర్ల మీదనో ఆ విధముగాని, లేదా కొత్తగా సృష్టించినట్లయిన, ఆ రిజిస్టరు పత్రపేజీగాని, మార్పు జరిగిన మూడు నెలల లోపల మున్సిపల్ ఎగ్జిక్యూటివు అధికారులకు పంపించవలెను లేదా అట్టి నిరూపణ ఏమియు లేకో అధికారికి నోటీసు ఇవ్వవలెను

(2) 10 లేక 12 వ సెక్షను క్రింద ఏ ప్రకటనలు యుజమాని చదివియైనను, ఆ యజమాని వారసులకుగాని, ఇతరులెవరికిగాని చెందినట్లు తనిఖీయవలసిన పత్రములలోగా మున్సిపాలిటి ఎగ్జిక్యూటివు అధికారులకు తెలియపరుచవలెను

(3) ఈ నిబంధన ప్రకారము ఇచ్చే నోటీసు మున్సిపలిటి ఎగ్జిక్యూటివు అధికారి నిర్ణయము (ప్రకారము ఉండవలెను ఎవరినోటీసులో అయితే మార్చబడునో వారు, ఆ మార్చబడిన నిరూపణ హక్కులు పెట్టవలసి యుండును

(4) మునిసిపల్ అధికారులకు తెలియజేయక పోవుటమార్పు జరిగినయెడల, తమ ఏ విధమైన నష్టమును పొందినను, ఇట్టి నిర్లక్ష్యమువల్ల కలుగు నష్టమేగాక, ఆ మార్పువలనేగాక ప్రదేశముపై అభివృద్ధి విరాళము (Betterment Contribution) తాను అట్టమార్పు నోటీసు నిచ్చి మునిసిపల్ రిజిస్టరులలో నమోదుఅయ్యేవరకు చెల్లించవలసియుండును

ఈ నిబంధన క్రింది పరతులకు తిప్పక వర్తించును (2) పై విరాళము చెలించుటకు ఎవరి స్థిర మార్చబడునో వారి మీద బాధ్యత తిప్పదు

(5) 25 వ సెక్షను (1) వ సబ్ సెక్షను ప్రకారము కౌన్సిలు ముందుగా అనుమతి చేయు హక్కు గలదు

(3) జి శ్రీ హరిరావుదొరి, మున్సిపాలిటి ఎగ్జిక్యూటివు అధికారి, మునిసిపల్ ఆఫీసు, ప్రొద్దుటూరు, 7-9-1953.

చెరుకుపంట పోటీలో తెలుగు రైతుబిడ్డకు ప్రథమ బహుమతి

చక్కెర ఉత్పత్తి చౌకగా సాగడానికి సహాయపడాలని వ్యవసాయమంత్రి ఉద్బోధ

మదరాసు, సెప్టెంబరు 17: చెరుకు ఉత్పత్తిదారులు కేరళంలో తిప్పుకు వ్యయంతో చెరుకును పండించి చౌకగా చక్కెరను ఉత్పత్తిచేయుటకు తగిన పెట్టాలని మదరాసు వ్యవసాయ మంత్రి డా॥ ఆర్. జానకీ గౌడగారు నిన్న పాయంత్రం గిండీలోని జిల్లా వ్యవసాయ ఆఫీసుదినంలో 1952 సం॥ చెరుకుపంట పోటీ బహుమతుల ప్రదానోత్సవానికి అధ్యక్షతవహిస్తూ విజ్ఞప్తిచేశారు.

